క్లుప్తంగా

నరసింహస్వామికి అభిషేకం



స్వామికి పుష్పాలంకరణ

పెద్దతిప్పసముద్రం : నరసింహస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా మండలంలోని కందుకూరులోని ఆలయంలో స్వామికి అభిషేకాలు నిర్వహించారు. పీటీఎంకు చెందిన పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో స్వామిని పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు స్వామికి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

30న గంగమ్మ జాతర



కనుమలో గంగమ్మ

మదనపల్లె సిటీ : కోరిన కోర్కెలు తీర్చే కనుమలో ఈ నెల 30న రాత్రి గంగమ్మ జాతరను పురస్కరించుకుని ఆలయం సుందరంగా ముస్తాబు చేశారు. రంగు రంగుల విద్యుద్దీపాలతో ఆలయాన్ని అలకరించారు. భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి, ఎండల నుంచి రక్షణకు చలువ పందిళ్లు వేశారు. శనివారం రాత్రి, ఆదివారం పగలు తిరుణాల నిర్వహణకు దేవాదాయశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

పేదలకు అన్నదానం



ఏఎస్‌ఐకు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

పెద్దతిప్పసముద్రం : తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పనిచేస్తున్న మూడే రెడ్డెప్ప నాయక్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆయనను మండలంలోని టి.సదుం పంచాయతీలోని చెన్నరాయునిపల్లి చెక్‌పోస్టుకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 18న ఏఎస్‌ఐ విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ తరుణంలో టి.సదుం గ్రామ పంచాయతీ ప్రజలు గురువారం ఏఎస్‌ఐ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జ్ఞాపకార్థం 500 మందికి అన్నదానం నిర్వహించారు.

చంద్రశేఖరస్వామికి శయనోత్సవం



ప్రత్యేక అలంకారంలో చంద్రశేఖరస్వామి

రామసముద్రం : మండల కేంద్రంలోని దిగువపేటలో వెలసి చంద్రశేఖరస్వామి ఉత్సవాలలో భా గంగా గురువారం శయనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించా రు. అధిక సంఖ్యలో భక్తులు హాజరు కాగా, అర్చకులు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఓటుహక్కుపై అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

గుర్రంకొండ : ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దారు శ్రీధర్, ఎంపీడీవో జగదీష్ అన్నారు. గుర్రంకొండలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే మనిషికి ఓటే ఆయుధమన్నారు. అనంతరం అక్కడే ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగార్జునరెడ్డి, ఎవో నాగశివారెడ్డి, వెలుగు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనారిటీల అభివృద్ధిపై చర్చకు సిద్ధం

- చంద్రబాబు సవాల్‌ను స్వీకరించిన ముస్లిం నాయకులు
- ఎన్ఆర్‌సీ, సీఏఏ రద్దు చేయిస్తామని చెప్పలేదెందుకు..?
- పొత్తు ధర్మాన్ని పాటిస్తే.. బీజేపీ ఫొటో, జెండా ఎక్కడ..?
- ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, ఏపీఎండీసీ చైర్ పర్సన్ షమీం అస్లాం



చంద్రబాబు సవాల్‌కు తాము సిద్ధమంటున్న మదనపల్లె మైనార్టీ నాయకులు

మదనపల్లె: 'మదనపల్లెలో మైనారిటీ సోదరులు అధికంగా ఉన్నారు. వారి అభివృద్ధికి టీడీపీ ఏం చేసింది? వైఎస్సార్ సీపీ ఏం చేసిందో.. చెప్పేందుకు చర్చకు సిద్ధమా' అని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, ఏపీఎండీసీ చైర్ పర్సన్ షమీం అస్లాం, మైనారిటీ నాయకులు ముబషీర్ తదితరులు వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మైనారిటీల అభివృద్ధి, సంక్షేమంపై తాము చర్చకు సిద్ధమేనన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధికే మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయని మదనపల్లె సభలో చంద్రబాబు చెప్పారన్నారు. అధికారం కోసం మాయమాటలు చెప్పడం.. ఏరు దాటాక తెప్ప తగలేసిన చందాన అధికారంలోకి వచ్చాక.. అన్నీ మరచిపోవడం ప్రజలందరికీ తెలుసునన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడి హోదాలో నిర్వహించిన చంద్రబాబు ప్రజాగళం సభ అట్టర్ ఫ్లాప్ షో అని టీడీపీ నాయకులే ప్రచారం చేసుకుంటున్నారన్నారు. మదనపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేస్తానని సభలో మాట్లాడిన చంద్రబాబు...14 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్‌సీ, సీఏఏలతో భయపడాల్సిన అవసరం లేదని ముస్లింలను మోసగించాలని ప్రయత్నించే బదులుగా... రద్దు చేయిస్తానని ఎందుకు చెప్పలేదన్నారు. చంద్రబాబు మాట మీద నిలబడే వ్యక్తి కాదని, మాటలు చెప్పి మోసగించే వ్యక్తి అని ప్రజలందరికీ తెలుసన్నారు. చంద్రబాబునాయుడుకు పెద్దిరెడ్డి ఫ్యామిలీ భయం పట్టుకుందని, అందుకే ఎక్కడకు వెళ్లినా, వారి పేరు ప్రస్తావించకుండా ఉండటం లేదన్నారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంకు కృష్ణాజలాలు తీసుకువచ్చి సస్యశ్యామలం చేసిన మంచి మనస్సు జగనన్నది అయితే... అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమ అభివృద్ధిని అడ్డుకున్న ద్రోహి చంద్రబాబు అన్నారు. తంబళ్లపల్లె, మదనపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో సాగు, తాగునీటి సమస్య తీర్చేందుకు గండికోట జలాశయం నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని తెచ్చేందుకు రూ.6,000 కోట్లతో ఎంపీ మిథున్‌రెడ్డి చర్యలు తీసుకుంటే... విమర్శించడం బాబుకే చెల్లిందన్నారు. మంచి చేశానని నమ్మకం ఉంటేనే ఓటువేయండని అడుగుతున్న జగన్‌మోహన్‌రెడ్డి లాగా ప్రజలను ఓటు అడిగే దమ్ము, ధైర్యం నీకు ఉందా బాబు అని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో మదనపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి ఘనవిజయం సాధించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ జింకాచలపతి, వెలుగుచంద్ర, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, యువనాయకులు శశాంక్‌రెడ్డి, గుండ్లూరురఫీ, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, కౌన్సిలర్‌లు రాజేష్, పాల్‌చంద్రశేఖర్, మేస్త్రీ శ్రీనివాసులు, బి.ఏ.ఖాజా, రేణుక, సర్పంచ్ శరత్‌రెడ్డి, తట్టినాగరాజరెడ్డి, బావాజాన్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ఆర్వో హరిప్రసాద్



ఆర్వోకు వినతిపత్రం అందిస్తున్న రాజకీయపార్టీల ప్రతినిధులు

మదనపల్లె : అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు ఎన్నికల సంఘం నిబంధనలు తప్పనిసరిగా పాటించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ హరిప్రసాద్ కోరారు. స్థానిక సబ్ కలెక్టరేట్‌లో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆర్వో హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 1, 2024 నాటికి 18 ఏళ్లు నిండిన యువకులు ఓటరుగా నమోదుచేసుకోవాలన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఓటరు జాబితాలో తమ పేరును తనిఖీ చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారానికి రాజకీయ పార్టీలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, 48 గంటల ముందుగా సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాజకీయపార్టీల నాయకులు.. అభ్యర్థులు లేకుండా స్థానిక నాయకులు గ్రామాల్లో జరిపే ఇంటింటి ప్రచారానికి అనుమతులు తీసుకోవాలని చెప్పడం కష్టంగా ఉందని, ఈ విషయంలో ఎన్నికల అధికారులు వెసలుబాటు కల్పించాలని కోరారు. దీనిపై ఆర్వో స్పందిస్తూ.. రాజకీయపార్టీల ప్రతినిధుల విజ్ఞప్తిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని, ఆయన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహసీల్దార్ రమాదేవి, వైఎస్సార్ సీపీ జింకాచలపతి, టీడీపీ ఇంతియాజ్, కాంగ్రెస్ రెడ్డిసాహెబ్, సీపీఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ బలగాలతో కవాతు



ములకలచెరువులో కేంద్ర బలగాల కవాతు

ములకలచెరువు : సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని సీఐ తమ్మిశెట్టి మధు కోరారు. మండల కేంద్రంలోని వీధుల్లో కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది గురువారం కవాతు చేపట్టారు. అనంతరం ప్రజలకు శాంతి భద్రతలపై వివరించారు. సీఐ మాట్లాడుతూ... ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిపేందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, సిబ్బంది, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుని కల్యాణం

స్వామివారి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

పెద్దమండ్యం : మండలంలోని పాపేపల్లెలో కుషావతి నది ఒడ్డున ఏకశిలగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామున స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామి వారు, శ్రీదేవి, భూదేవిలకు అభిషేకం చేసి అలంకరించారు. అనంతరం స్వామి వారిక కల్యాణోత్సవం నిర్వహించారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఆయన సతీమణి కవిత ఆలయానికి రాగా స్థానిక నాయకులు, ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి నిశ్చితార్థం సందర్భంగా అర్చకుల సంభాషణ భక్తులను ఆకట్టుకుంది. భక్తులకు అన్నదానం చేశారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామిని రథంపై ఊరేగించారు. చాందినీ బండ్లతో వచ్చి భక్తులు మొక్కులు తీర్చుకొన్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అంతకు ముందు ఉదయం స్వామిని పాపేపల్లె పురవీధులలో ఊరేగించగా, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, పి.రమణ, పీరాన్‌బి, బోడిమాని గీత, బాషా, జయరాం, గుడిసె క్రిష్టారెడ్డి, గుర్రం రమేష్, రవిచంద్ర, విష్ణుమాచార్యులు, బోడిమాని రామిరెడ్డి, గల్లా నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

తంబళ్లపల్లె : మండలంలో కన్నెమడుగు ప్రాథమిక పాఠశాలను ఎంఈవో నాగసుబ్బ రాయుడు గురువారం తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించి , విద్యార్థుల హాజరు పరిశీలించారు. విద్యార్థులకు ప్రశ్నలు సంధించి వారి విద్యాస్థాయిని తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన వంటను పరిశీలించారు. మెనూ మేరకు భోజనం వడ్డించాలన్నారు.

అయోడైజ్డ్ ఉప్పుతోనే జ్ఞాపకశక్తి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రమేష్‌రెడ్డి

పీలేరు : శక్తి మేధస్సుకు అయోడైజ్డ్ ఉప్పు వాడాలని డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. తలపుల పీహెచ్‌సీ పరిధిలోని జాండ్లలో అయోడిన్ ఉప్పు – ఆవశ్యకతపై గ్రామ ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలైన శారీరక, మానసిక ఆరోగ్యం, సరైన పెరుగుదల, చురుకుదనం, ఉత్సాహం, జ్ఞాపకశక్తి కావాలంటే అయోడైజ్డ్ ఉప్పు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, సిబ్బంది పాల్గొన్నారు.

కలిసికట్టుగా పార్టీని గెలిపించుకుందాం



కలికిరిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి

కలికిరి : కలిస కట్టుగా కష్టపడి పనిచేసి వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించాలని ఏపీఎండీసీ డైరెక్టర్ సి.హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. కలికిరిలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రతి నాయకుడు, కార్యకర్త గ్రామ, మండల స్థాయిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. కష్టపడి చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, బూత్ స్థాయి నుంచి క్యాడర్ పటిష్టంగా ఉన్నప్పుడే గెలుపు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ తిమ్మారెడ్డి, జెడ్పీటీసీ పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్ రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీడి హరి, భోగేష్, రమణప్రదీప్‌రెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రెడ్డెప్ప, వెంకటపతి, మల్లికార్జున, చంద్రశేఖర్‌రెడ్డి, ఇస్తియాక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గురువారం కలికిరిలో పర్యటిస్తారని ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి పట్టణంలోని హేమాచారి కళ్యాణ మండపంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని, గ్రామాల వారిగా పార్టీ బలోపేతంపై ఎంపీ, ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ, బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త, నాయకులు, వైఎస్సార్‌సీపీ అభిమానులు హాజరవ్వాలని ఆయన కోరారు.

జగనన్న వెంటే మైనార్టీలు



మైనార్టీలతో మాట్లాడుతున్న రియాసత్ అలీఖాన్

పెద్దతిప్పసముద్రం : రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలంతా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని ఆ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి డి.రియాసత్ అలీఖాన్ అన్నారు. పెద్దతిప్పసముద్రంలోని మైనారిటీలతో గురువారం ఆయన సమీక్షించారు. రియాసత్ అలీఖాన్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఆరు నియోజకవర్గాల్లో 2.50 లక్షల ముస్లిం ఓటర్లు ఉన్నారని, వైఎస్సార్‌సీపీకి అధిక ఓటు బ్యాంకు ఇక్కడే ఉందన్నారు. జగనన్న ముస్లింల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను మంజూరు చేస్తూ మైనారిటీల పక్షపాతిగా నిలిచారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, తంబళ్లపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

సంక్షేమ సారథికి విజయాన్ని అందిద్దాం

పీలేరు : సంక్షేమ సారథికి మరో విజయాన్ని అందిద్దామని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. పీలేరు పట్టణంలోని యల్లమంద క్రాస్, కావలిపల్లె ప్రాంతాల్లో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు యథావిధిగా కొనసాగాలంటే జగనన్నను రెండో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిలకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటరమణారెడ్డి



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

మదనపల్లె సిటీ : మదనపల్లె బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో 2024–25 సంవత్సరానికి నూతన అధ్యక్షులుగా తొట్లి వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా కాలం రఘుపతి, ప్రధాన కార్యదర్శిగా జి.బయ్యారెడ్డి,సహాయ కార్యదర్శిగా జి.ఎస్.సురేష్‌బాబు, లైబ్రరీ కార్యదర్శిగా పి.వి.ప్రసాద్, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శిగా బి.వేణుగోపాల్, మహిళా ప్రతినిధిగా ఎ.సుజాతలను ఎన్నుకున్నారు. ఈసీ సభ్యులుగా ఎ.శైలజ, కె.ఎం.కలీముల్లా, కలీముల్లా సయ్యద్, ఎం.లక్ష్మీకాంత్, ఎస్.ప్రవీణ్ అహ్మద్, కె.సోమశేఖర్, సి.శివశంకర్, జి.మంజునాథ్, జెఎస్.యశ్వంత్ క్రిష్ణ తదితరులు ఉన్నారు.

ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం

రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్



దూదేకులవారిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, తదితరులు

కలికిరి : రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీతోనే ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం లభించిందని రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ అన్నారు. మండలంలోని టి.సంద్రావారిపల్లి పంచాయతీ పరిధిలోని దూదేకులపల్లి, పేట ప్రాంతాల్లో ఆయన గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి జగనన్న లబ్ధి చేకూర్చారన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లతో ముస్లిం యువత ఉద్యోగావకాశాలు పొందగలుగుతున్నారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఏకమై మైనార్టీల హక్కులను కాలరాయడానికి పన్నాగం పన్నారని గుర్తుచేశారు. ప్రతి ముస్లిం మైనార్టీ వచ్చే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీని తమ ఓటుతో బలపరచాలని పిలుపునిచ్చారు. రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను మళ్లీ గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ రమేష్ కుమార్‌రెడ్డి, గంగయ్య, భాస్కర్‌రెడ్డి, షాహీన, రత్నశేఖర్‌రెడ్డి, ఆఘామొహిద్దీన్, రిజ్వాన్, ఇనాముల్లా తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణమూర్తి

తంబళ్లపల్లె : వేసవిలో మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కృష్ణమూర్తి ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల వారి తాగు నీటిపై ఆరా తీసి, సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ దిలీప్‌కుమార్, ఏఈ అశోక్‌లు పాల్గొన్నారు.

మామిడికి కవరే కవచం



మామిడికి కవర్లు కట్టిన అన్నమయ్య రైతు సహకార సంఘం నాయకులు

పీలేరు రూరల్ : మామిడి నాణ్యమైన పంట దిగుబడికి కవరే కవచమని అన్నమయ్య రైతు సహకార సంఘం అధ్యక్షుడు ఎం.జయబ్బనాయుడు పేర్కొన్నారు. తలపులలో పలు మామిడి తోటల్లో కాయలకు గురువారం కవర్లు కట్టే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో 10 లక్షల కవర్లు పంపిణీ చేయడానికి సిద్ధం చేశామని, ఇప్పటి వరకు 3 లక్షల కవర్లు అందించినట్లు తెలిపారు. ఈ ఏడు మామిడి దిగుబడి తక్కువ ఉన్నందున బేనిషా, ఇమామ్‌పసంద్, సువర్ణరేఖ తదితర మామిడికి మంచి డిమాండ్ ఉందని, ఆ కాయలకు కవర్లు కట్టాలని సూచించారు. అన్నమయ్య సహకార సంఘం నుంచి 350 టన్నులు విదేశాలకు ఎగుమతి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రటరీ సురేంద్రనాయుడు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే పొదుపు నేర్చుకోవాలి



మాట్లాడుతున్న హెచ్‌ఎం సావిత్రి

వాల్మీకిపురం : విద్యార్థి దశ నుండే విద్యుత్తును పొదుపు చేయడం నేర్చుకోవాలని స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సావిత్రి అన్నారు. స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఆధ్వర్యంలో గురువారం ఎనర్జీ క్లబ్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి శక్తివనరులను పొదుపుగా వాడాలని, ఐదు నక్షత్రాల విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్పన, ఉపాధ్యాయులు రమణప్ప, వసుమతి, భాస్కర్ నాయక్, సుజాత, కల్పలత, నాగరాజ, రవీంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఫైరోజా బేగం

వాల్మీకిపురం : క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేసినట్లు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కో హెన్స్ లైఫ్ సైన్స్ సహకారంతో టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకి వచ్చి గళ్ల పరీక్ష చేసుకుని వ్యాధి తీవ్రతను పరీక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, మురళి, భూపతి, క్రిష్ణమూర్తి, శ్రీలక్ష్మి, అమృత, సుధాకర్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజాభివృద్ధి సాధ్యం



ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి

వాల్మీకిపురం : సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డితోనే ప్రజాభివృద్ధి సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి అన్నారు. స్థానిక హసన్‌ఖాన్‌వీధిలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధితో జనం జగనన్న వెంటే నిలుస్తున్నారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు, రవి, ఖాదరి, చంద్రాచారి, రాజేష్, శ్యామ్, కిషోర్, పులిబ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

తంబళ్లపల్లె : ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చేసిన అభివృద్ధి, ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు స్వచ్ఛందంగా మొగ్గు చూపుతున్నారు. గురువారం పెద్దిరెడ్డి స్వగృహంలో ఎద్దులవారిపల్లె పంచాయితీ గజ్జలవారిపల్లె శంకరప్పనాయుడు, గుండ్లపల్లె పంచాయితీ సిద్దావాండ్లపల్లెకు చెందిన రామచంద్రారెడ్డిలు టీడీపీ వదలి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, ఆర్‌బీకే చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, నాయకులు చలపతినాయుడు, కరీముల్లా, రమణారెడ్డిలు ఉన్నారు.

జగనన్నకు మరో అవకాశం ఇవ్వండి

చింతల శివానందరెడ్డి



బొంతలవారిపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న చింతల శివానందరెడ్డి, తదితరులు

కలకడ : ప్రతి కుటుంబం అభివృద్ధి కోసం కృషి చేసిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని పీలేరు ఎమ్మెల్యే సోదరుడు, వాల్మీకిపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు చింతల శివానందరెడ్డి కోరారు. మండలంలోని కదిరాయచెర్వు పంచాయతీ వడ్డిపల్లె, బొంతలవారిపల్లె తదితర గ్రామాలలో ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకే ఓటువేసి మరొక్కమారు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీగా పివిమిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యే గా చింతల.రామచంద్రారెడ్డికి రెండు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, ప్రత్యేక ఆహ్వానితులు జివికిషోర్, పుల్లయ్య, రెడ్డిశేఖర్, ఆంజి, రెడ్డెప్ప, చలపతి, అంజన్‌కుమార్, చలమయ్యగౌడ్, శ్రీనివాసులు, అన్నయ్య, రెడ్డిమోహన్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.